# పోలవరం జిల్లా ఏర్పాటు నిర్ణయం పై ఎమ్మెల్యే హర్షం



**రంపచోడవరం, పెన్ పవర్ ,నవంబర్ 25** :రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లా ఏర్పాటు నిర్ణయంపై ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్పర్సన్ మిరియాల శిరీషదేవి హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, మంత్రివర్గ ఉప సంఘానికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. విలీన మండలాల పర్యటనలో ఇచ్చిన హామీని సీఎం నేడు నెరవేర్చినట్టుగా పేర్కొన్న శిరీషదేవి, పోలవరం ప్రాజెక్టు ముంపు ప్రాంతాల అభివృద్ధి దృష్ట్యా రంపచోడవరం కేంద్రంగా కొత్త జిల్లా ఏర్పాటు చారిత్రాత్మక నిర్ణయమని అన్నారు.


# పెన్ పవర్

## ఉభయ గోదావరి

కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు


# రైతును రాజు చేయడమే లక్ష్యం

## అన్నదాతకు అండగా కూటమి ప్రభుత్వం



**సీతానగరం, పెన్ పవర్, నవంబర్ 25:**రానున్న రోజుల్లో రైతును రాజు చేయడమే కూటమి ప్రభుత్వం ముందున్న ఏకైక లక్ష్యమని రాజానగరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ రాష్ట్ర కార్యదర్శి రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి పేర్కొన్నారు. అన్నదాత పండుగ కూటమి ప్రభుత్వం ఎప్పుడు ఉంటుందన్న ఆయన వారికి మరిన్ని ప్రయోజనాలు చేకూరేలా కొత్త పథకాలను తీసుకు వస్తున్నట్లు తెలిపారు. రైతన్నా..! మీకోసం కార్యక్రమంలో భాగంగా మంగళవారం నాడు సీతానగరం మండలంలోని రామచంద్రపురం గ్రామంలో రైతులతో ఆయన ముఖాముఖి నిర్వహించి పత్రాలను ఆవిష్కరించారు . ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో రైతులతో ఆయన మాట్లాడుతూ వ్యవసాయానికి సంబంధించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించిన పంచా సూత్రాలను వివరించారు. రానున్న ఐదు సంవత్సరాలలో రైతును రాజుగా చేసేందుకు పాటించవలసిన పంచ సూత్రాలను బొడ్డు వెంకటరమణ చౌదరి వివరించారు. రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీరు అందించేందుకు గాను అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసి సమర్ధవంతముగా నీటిని నింపుతాం అన్నారు. అందిన నీటిని కూడా వృధా కాకుండా చూడాలని ప్రతి పంటకు అందిన నీటిని నిరుపయోగం కాకుండా చూడాలని సూచించారు. సమాజములో నేటి ఆహార అలవాట్లుకు అనుగుణంగా ప్రకృతిలో వచ్చే మార్పులకు అనుగుణముగా రైతులు సాగు పద్ధతులు మార్చుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని రాగులు, జొన్నలు కొర్రలు వంటి వాటికి డిమాండ్ వచ్చిందని చిరుధాన్యాల సాగు మరింత పెరగాలన్నారు. సాగుకు టెక్నాలజీ తోడైతే ఇంకా తిరుగు ఉండదు అని రైతులకు అధిక ఉపయోగం చేకూరేలా అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. రైతులకు పెట్టుబడి సాయంగా మద్దతు ఇచ్చేందుకు అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం కింద రెండు విడతల్లో సాయం అందిస్తున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో గుర్రం ఉదయ్, సొసైటీ చైర్మన్ కాంద్రు శేఖర్,వలవల రాజా,గద్దె వెంకటకృష్ణ చౌదరి, మండా రాంబాబు, సర్పంచ్ సంగన చిన పోసియ్య, ఇందుగుమెల్లి సతీష్, దుద్దుపూడి శ్రీను, షేక్ మిరా షరీఫ్ రాజు, తదితరులు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర పండుగగా జగ్గన్నతోట ప్రభల తీర్థ మహోత్సవం

**రాష్ట్ర పండుగగా గుర్తించేందుకు ప్రభుత్వం సమ్మతించింది.**

**రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్**



**అంబాజీపేట, పెన్ పవర్, నవంబర్ 25:**నాలుగు వందల ఏళ్ల చరిత్ర కలిగిన జగ్గన్నతోట ప్రభల ఉత్సవాన్ని రాష్ట్ర పండుగ. డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి. గన్నవరం నియోజకవర్గం అంబాజీపేట మండలం మొసలపల్లి గ్రామంలో ప్రతి ఏటా సంక్రాంతి సందర్భంగా నిర్వహించే "జగ్గన్నతోట ప్రభల తీర్థాన్ని" రాష్ట్ర పండుగగా గుర్తించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమ్మతించారని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. మంగళవారం రాజోలు పర్యటనలో ఉన్న మంత్రి కందుల దుర్గేష్ దృష్టికి రాష్ట్ర నీటిపారుదల డెవలప్‌మెంట్ డైరెక్టర్, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు శిరిగినీడి వెంకటేశ్వరరావు ఈ అంశాన్ని ఆయన దృష్టి కి తీసుకువచ్చి వినతి పత్రం అందించగా ఈ విషయంపై మంత్రి దుర్గేష్ స్పష్టతనిచ్చారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ తెలుగువారి పెద్ద పండుగగా జరుపుకునే సంక్రాంతిని పురస్కరించుకొని ఏటా లక్షలాది మంది భక్తుల కోలాహలం మధ్య అంగరంగ వైభవంగా జరిగే జగ్గన్న తోట ప్రభల తీర్థ మహోత్సవానికి ప్రత్యేకత ఉందన్నారు. ఈ ప్రభల తీర్థ మహోత్సవం లో ఏకాదశ రుద్రులు ప్రభలను లక్షలాది మంది భక్తులు దర్శించుకుంటారని ఈ నేపథ్యంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, పర్యాటక మంత్రిగా తాను, సృజనాత్మక, సాంస్కృతిక సమితి ఛైర్ పర్సన్ తేజస్విని పొడపాటి వేర్వేరు సందర్భాల్లో 450 ఏళ్ల చరిత్ర కలిగిన ప్రభల ఉత్సవాన్ని రాష్ట్ర పండుగగా గుర్తించాలని సీఎం దృష్టికి తీసుకెళ్లామని గుర్తుచేశారు. ఈ క్రమంలో ప్రభల తీర్థాన్ని త్వరలోనే పూర్తిస్థాయిలో రాష్ట్ర పండుగగా గుర్తించేందుకు సీఎం వెంటనే సమ్మతించారని స్పష్టం చేశారు. ప్రతి ఏటా కన్నుల పండుగగా జరిగే ఈ ఉత్సవానికి రాష్ట్రం నలుమూలల నుండి లక్షలాది మంది భక్తులు కుటుంబ సమేతంగా విచ్చేసి భక్తి పారవశ్యంలో మునిగి తేలుతారన్నారు. ఎన్నో తరాల నుండి సంప్రదాయంగా వస్తోన్న ఈ ప్రభల తీర్థం జరిగే సమయంలో పండుగ వాతావరణం నెలకొని అధ్యాత్మిక శోభ సంతరించుకుంటుందన్నారు. వీటన్నింటితో పాటు కోనసీమ వాసుల ఆకాంక్షను దృష్టిలో ఉంచుకొని కూటమి ప్రభుత్వం ప్రభల తీర్థాన్ని రాష్ట్ర పండుగగా ప్రకటించడం ఆనందంగా ఉందన్నారు. ఏకాదశ రుద్రులతో పాటు వివిధ రూపాలతో తీసుకువచ్చే జగ్గన్నతోట ప్రభల తీర్థ అద్భుత ఘట్టాన్ని అందరం కలిసి ఘనంగా నిర్వహించుకుందామని, అదే విధంగా ప్రపంచానికి చాటి విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు.

# హైకోర్టు ఆదేశాలపై కలెక్టర్ కీర్తి చేకూరి

# గాయత్రి ర్యాంపూ ఆకస్మిక తనిఖీలు





**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 25:**రాష్ట్ర హై కోర్టు ఆదేశాలు మేరకు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి గాయత్రి ర్యాంపూ ను అధికారులతో కలిసి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు.
కలెక్టర్ వెంట మైన్స్ సహాయ సంచాలకులు డీ ఫణి భూషణ్ రెడ్డి, రెవెన్యూ డివిజనల్ అధికారి ఆర్ కృష్ణ నాయక్, అర్బన్ తహసిల్దార్ పాపారావు , ఫారెస్ట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.సాండ్ డప్పింగ్ యార్డు సంబంధించి బోబ్బ ఆనంద కుమార్ పిటిషనర్ , అటవీ శాఖ అధికారులు బోట్స్ మ్యాన్ సొసైటీ తదితరులు , మధ్య భూ సంబంధిత సమస్య నేపథ్యంలో జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలన చేశారు. క్షేత్ర స్థాయి పరిశీలన వివరాలను హై కోర్టు కు నివేదించడం జరుగుతుందని అధికారులు తెలియ చేశారు. గతంలో డి సిల్టేషన్ కోసం అనుమతులు ఇచ్చి రద్దు చేసిన బోట్స్ మ్యాన్ సొసైటీ లు ఇంకా జీవనాధారం కోసం కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయా లేదా అని వివరాలు తెలుసుకున్నట్లు తెలిపారు.

# నాలుగు మినీ అంగనవాడి సెంటర్ల అప్ గ్రేడ్.



**నియామక పత్రాలు అందించిన మంత్రి సుభాష్.**

**కె గంగవరం పెన్ పవర్ నవంబర్ 25:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజవర్గం కె గంగవరం మండలంలో నిర్వహిస్తున్న నాలుగు మినీ అంగన్వాడి కేంద్రాలను మెయిన్ అంగన్వాడి సెంటర్ లుగా అప్ గ్రేడ్ చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి.అప్గ్రేడ్ అయిన అంగన్వాడి వర్కర్లకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ చేతుల మీదుగా నియామక ఉత్తర్వులు అందజేశారు.మినీ అంగన్వాడి కేంద్రాలను మెయిన్ అంగన్వాడి కేంద్రాలుగా అప్ గ్రేడ్ చేయడంతో కొత్త కొంపలు,నీలగిరి పేట,కొనరేవు పాడు,నల్లచెరువు గట్టు అంగన్వాడి కేంద్రాలు ఇకనుంచి పూర్తిస్థాయిలో సేవలు అందించనున్నాయి.ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ ప్రభుత్వ%శీ% అంగన్వాడి సెంటర్ల ద్వారా విద్యతో పాటు,పిల్లలకు పౌష్టికాహారం అందించాలనే లక్ష్యంతో కృషి చేస్తుందన్నారు.అంగన్వాడి సెంటర్లకు అవసరమైన సౌకర్యాలు కల్పించడానికి తగిన నిధులు కేటాయించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సిడిపిఓ వివి వరహాలక్ష్మి,సూపర్వైజర్లు పార్వతి, మాణిక్యంబ, అంగన్వాడి వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యం..





- ప్రతి రైతును ఆదుకుంటాం మంత్రి నాదెండ్ల మనోహర్
- రైతు సేవా కేంద్రాన్ని సందర్శించి ధాన్యాన్ని పరిశీలన మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ..

**కోరుకొండ, పెన్ పవర్, నవంబర్ 25:.** రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని ప్రతి రైతును ఆదుకుంటామని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. మంగళవారం ఉదయం రాజానగరం నియోజకవర్గం సంపత్ నగరం గ్రామంలో రైతుల వద్ద ఉన్న ధాన్యాన్ని పరిశీలించి, పండించిన ప్రతి రైతును ఆదుకుంటామని గిట్టుబాటు ధర కల్పిస్తామని నాదెండ్ల మనోహర్ అన్నారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ హయాంలో రైతులను దారుణంగా వంచించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వైసీపీ ప్రభుత్వం పెట్టిన బకాయిలను రైతులకు జమ చేయడం జరిగింది అనే ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అన్నారు.
వ్యవసాయాన్ని పండగ చేసే విధంగా రైతులకు అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకాలు ద్వారా ఆర్థిక సాయం అందిస్తున్నాం అని
రైతుల పండించిన ధాన్యాన్ని ఆఖరి గింజ వరకు కొనేలా మంత్రి నాదెండ్ల మనోహర్ చేస్తున్న కృషి అభినందనీయం బత్తుల అన్నారు. రైతుల పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధరతో పాటు ధాన్యం నింపేందుకు అవసరమైన గోనే సంచులను పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచారు.ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ
ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతాంగాన్ని కూటమి ప్రభుత్వాన్ని విధాల ఆదుకుంటుంది ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దిశా నిర్దేశంతో పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రత్యేక చొరవతో రాజానగరం రైతులకు అన్ని విధాల న్యాయం చేస్తున్నాము.
రైతన్నలకు ఏ కష్టం వచ్చినా కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది.మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ భరోసా
ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాసేన కోసం నావంతు రాష్ట్ర కమిటీ కో ఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకట లక్ష్మి,జాయింట్ కలెక్టర్, ఆర్ డి వో కృష్ణ నాయక్, జిల్లా వ్యవసాయ అధికారులు డి సి సి బి చైర్మన్ తుమ్మల బాబు, సివిల్ సప్లయ్ చైర్మన్ తోట సుధీర్, డైరెక్టర్ బోడపాటి శివదత్, రుడా చైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి, తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు పెందుర్తి అభిరామ్, ఏఎంసి వైస్ చైర్మన్ ముక్కా దేవి రాంబాబు, రాజమండ్రి సిటీ జనసేన అధ్యక్షులు వై శ్రీను, రాజానగరం నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకులు అడపా శ్రీనివాస్,యర్రం శెట్టి పోలారావు, కోరుకొండ సొసైటీ చైర్మన్ బత్తుల గోపాలకృష్ణ, శ్రీరంగపట్నం సొసైటీ అడపా వీరబాబు ప్రభుత్వ అధికారులు జనసేన టిడిపి బిజెపి నాయకులు కార్యకర్తలు వీరమహిళలు పాల్గొన్నారు.



